కథ :

ఊరుపిసికలు పోరువెట్టి....

వి. భానుమూర్తి

గూటికింద కమ్మేసిన కోడిపుంజు కుక్కురూకూ అని ఉరిమినట్టు మున్మారు కూసింది. మాంచి నిద్దురలున్న వెంకటయ్యకు పటుక్కున తెలివైంది. అరె నీ తల్లి! తెల్లారే పొయెనసుకుంట దిగ్గున మంచంల లేసి కూసున్నాడు. ఈ అలికిడికి పక్క నున్న లచ్చిమి జర ఒత్తిగిలి పక్కకు దిరిగి పడుకున్నది. రాత్తిరి సాల సేపటిదాక ఊల్లె ముచ్చట్లు ఎవుసాయం ముచ్చట్లు నడిజాము దిరిగేదాక మాట్లాడుకుంట పండు కున్నందుకయింతాలె లచ్చిమికి మెలుకువ రాలేదు. వెంకయ్య లచ్చిమి మొఖంకేసి తేరిపార జూసెటాల్లకు లచ్చిమి పెదాలు ముసిముసిగా నవ్వుతానయి.

తొలి కానుపాయెనని మూన్నెల్లు ముందుగాలనే లచ్చిమి తల్లి పోరుపెట్టి తీసుకచ్చింది. ఆమెను జూడకుంట పట్టుమని పదిరోజులన్న మనుసాగుతలేదు. వెంకయ్యకు. ఎప్పుడయినా అచ్చింతెల్లారే ఆపసుపోతనంటె లచ్చిమి సాగ నిత్తలేదు.

అయిటి నెత్తిమీదికచ్చె ఓసారి జూసిపోతె అయిటి పనిజేసుకోవచ్చునని వారం రోజుల కిందనే వెంకటయ్య అత్తగారింటికచ్చిండు. లచ్చిమి బలవంతం మీద ఈ వారం రోజులాగిండు. కాని రాత్రి గాలివానతోటి మంచిగనే పడ్డది వాన. తెల్లారే జామున పోతనని లచ్చిమిని ఒప్పించిండు. పుంజు మల్లోసారి గూసెటాల్లకు లచ్చిమి

చేసుకుంటున్న కృషిగా, వ్యవసాయంగా ఉంటుంది. అంటే ఇక్కడ సాగే త్యాగం శ్రామిక వర్గాలు అనంత కాలంగా చేస్తూ వస్తున్న త్యాగం కన్న గుణాత్మకంగా వేర యినది మాత్రమే కాదు, పాత త్యాగాల వ్యర్థత్వాన్ని రద్దు చేయడానికి ఉద్దేశించినది. అంటే ఇక్కడ త్యాగం మానవ శ్రమశక్తి మీద, మేధ మీద గౌరవం నుంచి, మానవజాతి భవిష్యత్తు పట్ల ఆకాంక్ష నుంచి పెల్లుబికినది. ఈ త్యాగం వ్యర్థం అయ్యే అవకాశం ఎంత మాత్రం లేదు.

[జులై 28 మృత వీరుల సంస్మరణ సందర్భంగా]

గూడ లేపింది. భర్త తయారును జూసి పెంట పొలాల్లకు జేరినంత పరిగడ్డి జొన్న సొప్ప తడుపకుంట ఇంట్ల అటుకు మీద పెట్టినంక మల్ల రావన్నని మాట దీసుకొని గలుమెల్లెదాక సాగదోలింది.

ఊరు దాటంగనే అన్ని తుట్టె పొదుకలున్నయి. తెల్లారెటాల్లకు ఇల్లుజేరి పెంట జేరగొట్టాలన్న ఏగిరంతోటి వెంకటయ్య జెప్ప జెప్ప నడవ వట్టిండు. ఎంకటయ్యకు రెండెడ్లున్నయ్, రెండెకురాల సెలుకున్నది. పోయినేడే పాలేరు తనం జేసుడు మంచిగని పియ్యత ఓ రెండెడ్లు కొనుక్కొని తన సెలుక దున్నుకుంట రాం గోపాల్‌రావ్ దొరది ఎకురం పొలం బటాయికి దున్నతాండు.

పోయినేడే ఊరజెరువు కిందున్న పెద్ద పెద్ద పట్టేదార్ల పొలాలను భూమి లేనోల్లంత దున్నుకుందామని జండాలు నాటిండ్లు. కాని పోలీసుల దెబ్బల, కేసుల భయానికి దున్నిన పొలాలను అట్లనే ఇడిసిపెడితే రెండు పంటలకు భూమి అట్లనే బీడే ఉన్నది. రివ్వుమని ఒక్కసారచ్చిన ఈదురుగాలికి తొవ్వ పక్కనున్న తేకు టాకుల మీన రాత్రి పడ్డ వానకు నిల్చిన నీల్లన్నీ వెంకటయ్య మీద జల్లునపడేటాల్లకు ఆలోచనలల్లున్న ఎంకటయ్య ఈ లోకంల కచ్చిండు. ఇంకో రెండు కిలో మీటర్లు నడిస్తే రోడ్డు వస్తది.

తొవ్వకు రెండు దిక్కుల గజమెత్తు గజమెత్తు తేకు మొదలున్నయ్. ఆటి పక్కపొంటి పుల్లుగట్టెల తీరుగ తేకు పొదుకలు మొలిచినయ్. రెండు మూడేండ్ల కిందనయితే పెద్ద పెద్ద తేకు మాకులుండె. ఈ పల్లెల మనిషికో ఇల్లు గట్టుకున్నా ఈ తేకువనం ఒడిసేది గాదు. నాగటి కానికని సెట్టు ముట్టుకుంటె సయికోడు సావ దెబ్బలు గొట్టేది. అసోంటి సైకోల్లకేం రోగం బుట్టిందోగాని దూలాలకు దూలాలు, మొట్లకు మొట్లు, లారీలకు లారీలు పట్నానికి తర్లి పోతుంటే పల్లెత్తు మాటనలేదు ఈ జంగలాతోల్లు. ఏందిట్ల గావట్టెనని ఉండబుద్దిగాక ఓసారి సైకుదారు సాబు నడిగితే! ఏం జెయ్యమంటాడ్లయ్యా? నౌకరి జేస్తే బాధ. చెయ్యకుంటో బాధ. ఎం ఎల్లే సాబ్‌కు ఎడమ సెయ్య సోంటోడట ఆ రాఘవులు సేఠ. అని లాఠీ ఆపితిమా అంటే "పొదుకలన్న లేని బోడగుట్టలల్లకు తబాదల జేపిస్తమని బెదిరియ్యవట్టిరి". అని పండ్లు కొరుక్కవట్టిండు. మెల్ల మెల్లగ పేకులు వాసె మొద్దులు వాయి కాటు జంగలంత గంగల గలిసె. కొడిసె బొదుకలు, కారెం

927

గల పోరుకలు మిగిలిపాయె. ఈ బేరిన్ పొగాకచ్చిన కాస్నంచయితే బేర్నీలల్ల గాలపెట్టెతందుకు తునుకులు పొలాలన్నీ పాడయిపోయె. తిందామంటె తునికి పండు పాలపండు బంగారమై పాయె. ఇట్లాలోచన జేసుకుంట పొరుకల్దాటి రొడ్డెక్కనే ఎక్కిండు ఎంకటయ్య.

పొరుకలల్లకెల్లి బయటకచ్చి తూర్పు దిక్కు దిరుగంగనే కరకర పొద్దువొడుస్తాంది. కాసేపట్ల నడిసేటల్లకు దూరంగా ఎంకటయ్య ఊరి పొలాలల్ల మనుసులు అటీటు తిరుగుతాండ్రు. బీడున్నందుకు వెలులిచిన గొలిమిండ్లన్నీ ఆవోల్లంత పీకుతాండ్రు. మొగోల్లేమొ ఏందో తాళ్ళు పట్టుకొని అటీటు తిరుగుతాండ్రు. అరె నీయవ్వ! వారం రోజుల్లనే ఎంత మారిపోయిండ్రు జనాలు. ఇంత దైర్నం ఈల్ల కేడికెల్లచ్చె. ఈ దైర్నం ముందుకు ఎవరు నూరిపోసిరి! ఇసిత్ర పోయిండెంకటయ్య. ఆగ బుద్ధిగాలె కాల్లేపిండు మంది దగ్గరి కచ్చి నంక ఆగిండు. జంగాలు నాటిసప్పటోల్లెవ్వరు లేరు. ఓహో! ఆనాడు దైర్నం జేసి రాకపోయినా ఇప్పటికైన దైర్నం దెచ్చుకొని అచ్చినందుకు సంబుర పడ్డడు.

"ఏమోయ్ లచ్చులు బావా? ఇప్పటికన్నా దైర్నమచ్చిందా?" లచ్చులు సప్పుడు చేయలేదు.

"ఏందో బాల్తాతా? అందరు గల్సి దున్నుకునుదేనాయే. కొల్సుడెందుకో?" అంటే అయిన గూడ సప్పుడు జెయ్యలేదు.

"ఏందుక్రా! మీకేం రోకమచ్చిందంటే" గూడా ఎవ్వల్చప్పుడు జేస్తలేరు. దూరంగ నడింగెట్టు మీన దూపకు సల్లంబలి నెత్తిబున్న అంచెల పెట్టుకోని ఇటు దిక్కే జూసుకుంట మెల్లమెల్లగ నడుస్తున్న గొల్లోల్ల కొమురక్క కనిపిచ్చింది.

"ఏంది కొమురక్కా ? నేనడుగుతే ఈల్లొక్కమాట గూడ జెప్తలేరు ? పెదోల్ల భూములు దున్నే దైర్ణం ఈల్లకెట్లచ్చింది".?

"తమ్మి అదంతోకథ. మందకాడ మీ బావున్నడు అయినయితే నీకన్నిబద్దు బద్దుల కమానంగ జెప్తడు. పోదాం రమ్మ"ని పిల్చింది.

కొమురక్కెనుక ఎంకటయ్య నడుసుకుంటత్తాంటే అంత దూరంల నుంచి

928

జూసిన పర్వతాలు "ఏందోయి పిలగ! కొత్త కోడలు తీరుగనేమొ మీ అక్క కొంగు సాటున అంగంగి అత్తానవ్?" అన్నడు.

"అపుమరి నువ్వంటె భయపడె. మొన్నపూసనాడు కోండ్రిగాళ్ళ రెండు గొర్రె బొక్కల నిగ్గుకోని పోతాంటె, దుడ్డు గర్రందుకోని భామ్మీన గొట్టుకుంట సావు సావ్మని లబ్బ లబ్బ మొత్తుకుంటివి. గంత ధైర్నవంతునివైతివి మరి. ఇక నీకు భయపడకుంటె ఎట్లయితది గని."

"మంచిగన్నవు తమ్మి. ఆ బెంబడిపడితె ఉడుకుడుకు పానాలతోటన్న జీవాలు దొరికేటియిగదా అని నేనంటె అవ్యెట్ల బతుకాన్నే మరని నాకే సమాధానం జెప్పవట్టె".

"సరెగని మీ అక్కా తమ్ముడు గలిసి నన్నాడి పోసుకునుడేనా లేక కడుపుల కింతేమన్న ఇచ్చుడు గిట్ల ఉన్నదా లేదా"? పర్వతాలు.

"తమ్మీ నువ్గూడ మొకం గడుక్కో బుక్కెడంత దూపకు దాగేవ్" అను కుంట రెండు దుత్తల్ల సిక్కటి సల్ల గలిపిన అంబలివోసి అంచుకు సింతసిగురు తొక్కు వెట్టింది.

గట్టిగ రెండు బుక్కలు మింగి సింతసిగురు తొక్కు నాలికకు రాసి సప్ప రించుకుంట "ఏందోయ్ పిలగ ఎటువోతబేనా ? ఇక్కడ రాజ్జాలకు రాజ్జాలే మారి పోతానయ్." అని పర్వతాలన్నడు.

"అదే బావ నేనడుగుదామనుకుంటాన. ఆ మాతంగి లచ్చులు గిట్ట మనం జండాలు వాతి దున్నిన్నాడు రాకనేపాయిరి. ఇప్పుడేమొ ఆల్లంత గొలిమిర్లేరుకుంట దున్నేతందుకు తయారైతాండ్రేంది"?

"ఏం జెప్పుమంటవోయ్ గద్దెల మీద గూసుండెటోల్లు ఆల్లకు పాయిదమె టట్టుగ కానుండ్లు జేసుకుంటరు".

"అసలు జరిగిందేదో జరజెప్పు. నసపెట్టి నానపెట్టి సంపకు"

"ఆ మల్రెడ్డి పొలాలైనా ఆ బుచ్చిపంతులు పొలాలైనా మనోల్ల దగ్గర తవ్వేటి సోటి బాకి కింద గుంజుకున్నయేనామె. ఆల్లయ్యేలు పోడుగొట్టిరా ? ఆల్ల

929

వ్వాలు అంబల్లుమోసిరా? నలుబయేండ్ల నుంచి దున్నుకోవట్టిరి. ఆల్లబాకి ఎప్పుడో దేసిపొయ్యని మనమ్ మనం దున్నుకుందామని అనుకుంటిమా ? ఆ భూములెవ్వాలు గొనక బయాయికెవ్వాలు దున్నన చేతికి రెండు పంటలు రాకపాయెటాలకు ఈ పెద్ద తలకాయలన్నీ పట్నం జేరినయ్. వాళ్ళ ఎం. ఎల్లేలతోటి ఇసారం జేసుకున్నయ్. మునుపు పజలంత భూములకొసం కొట్లాడెటట్లు ఉన్నరని భూమి సీలంగని పెట్టుకొని ఓమ పండని, తొండలు గుడ్లుపెట్టే భూములకు వేయిలకెయిలకు అమ్ముకున్న సంగతి మతిలోకి దెచ్చుకున్నరు. ఇప్పుడిగ ఈల్ల భూములను సర్కారె గొనాలె. ఖజానాల నుంచి జనం సొమ్ము ఈల్ల జేబులల్ల నిండాలెనని ఉపాయం జేసిండ్లు".

"ఆల్లట్ల సోంచాయించంగనే అయిపాయెనా ? మనము త్తగనే సేతులు ముడుచుకోనుందమా బావ నువ్వు గూడ గట్లనే అంటవు".

"మనం ఊకుండమని వాల్లకెరుకెనోయ్. అందుకే మన సేతులు, నోళ్ళు కట్టేటట్టుగ కానూండ్లు జేసింద్రు".

"ఏం కానున్లట? అల్ల కోసం జేసుకున్న కానూన్లతోటి మనకేంపని?"

"గట్ల పూర్తిగ కొట్టి పారేయకు. అల్లు ఎట్ల జేసింద్రో జర ఇను. అర్జనుల కోసం ఏందో కార్పొరేషన్ ఉందట గద ? ఇంతకు ముందైతే ఆల్ల పైసలతోటి అల్లకు కోల్లకు, గొర్లకు అప్పులిచ్చేదట? ఇప్పుడేమో ఆల్లకోసం దీసిన నూరుకోట్ల రూపాయల తోటి దొరల భూములు గొని సగం ధరకు అర్జనులకి త్తరట".

"అర్జనుల దగ్గర పైసలెక్కడున్నయ్ ? అసలు అట్టిగనే ఇడిసి పెట్టవలసిన ఈ భూములకు ధరెవ్వడు నిర్ణయం జేసిండు"?

"మొన్న నాగ్రోటాల కిందట నువ్వు లెవ్వు ? అర్జన కార్పొరేషనోడట ఒకడు జీబులచ్చిండు. మల్‌రెడ్డింటికాడ అంతెత్తేసిండ్లు. ఆడు దావత్ దిన్నంక కొంత మందిని జమేసి ఇక్కడ భూములకేమి రేటున్నదని అడిగిండు. మల్‌రెడ్డి పటేలు మనుసులే అంత సుట్టు జేరి రెండువేలన్న జెయ్యని సేను సెలుకలకు పది వేలన్నరు. పదివేలు జేసే ఔలా లన్నింటికీ నలుభై వేలన్నరు. గట్ల ధర జేసిండ్లు. ఆ లెక్కన ఈ పట్టెదార్లకు సర్కారు పైసలిత్తదట. ఆ భూమినేమొ అర్జనోల్లకు పంచుతరట".

930

“ఎంతన్యాయం బావ ఇది. మన ఊల్లె రెండువేలన్న జేయని భూమికి పది వేలు, పదివేల్న పొలానికి నలభై వేల చొప్పున పజల సొమ్మును ఈ పట్టెదార్లు అప్పనంగ దింటాంటె మనం ఊకుండుడే నంటవా మరి ?”

“అప్పుడే ఎందుకేగిర పడుతున్నావోయ్ పిలగ సూద్దాం ఎట్లుంటదోమరి”. ఇప్పటికైతే ఒక్కనాడన్న పాలె వట్టని ఈ పట్టేదార్లంత పాలేర్ల కట్టంతోటి పొట్టల్ నింపుకునేటోల్లేగద. అసోంటిది ఇప్పుడిగ మన పల్లెల్నిడిసి పట్నాలకు పొయ్యేటందుకైతె తయారైనట్టుగ ఈ భూపులెవ్వారం జెప్తాందిగద. ఇగ మనం జూసేదల్ల పజల సొమ్ము పట్టేదార్ల జేబులల్లకు వోకుంట జూడాలె గంతె. ఆపెం కదే తిరిగి పడుతదిగ”.

“అయిందానికి బావ ! ఆ సంగతి పెద్ద సుచ్చపేం గాదు. మాపటీలి ఆ మాతంగోల్ల వాడల గూసుండి అంత మాట్లాడుకుందాం”.

అప్పటికే మందలేసే ఏల్లయ్యింది. ఎంకటయ్యలేసి ఇంటి మొకం పట్టిండు. పర్వతాలు గొర్ల మందను లేపుకొని పొరుక లల్లకు వోయిండు.

× × ×

పుచ్చపువ్వు తీరుగ తెల్లగెన్నీల గాత్తాంది. ఎంకటయ్య, పర్వతాలు ఇంటింటికి దిరిగి జెప్పచ్చిండ్లు గనక బువ్వదిన్నోల్లొక్కలొక్కలు గాంధిబొమ్మకాడికి జమైతాండ్లు.

“ఆందరచ్చినట్లేనా బాల్తాతా?” అన్నడు ఎంకటయ్య

“ఆతుకూరోల్లాడల పెద్దమనిషి రానట్టున్నది”.

“అగగో దగ్గుకుంటచ్చేటాయన మల్లేసేపటు” అన్నరు మందిలనుంచి.

సరాయించుకొని ఎంకటయ్య మాట్లాడబోయిండు.

“ఏందే ఎంకటన్నా ? సర్కారోల్లు అరిజన్లకేమన్న మంచిపని జేత్తాండ్లంటే ఆండ్ల అన్ని తప్పులే తీత్తవ్ నువ్వు. వెనుకటెప్పుడో ఇందిరమ్మ రాజబరణాలనేటి యేంటియో రద్దుచేసి సైస కక్కరకు రాని బిరుదులన్నింటికి కోట్ల డబ్బిచ్చి గొన్న దని అల్లు పెద్ద పెద్ద కార్ఖానాలు వెట్టుకునేందుకు పజల సొమ్మంత అనా[illegible]

లకు దొబ్బపెట్టిందంటివి. మొన్నటికి మొన్న సీలింగులనిపెట్టి అక్కెరకు రాని కప్పల్, తొండల్ గుడ్లు పెట్టె దొరల భూములకు సీయిలకెయిలు పజల సొమ్మే ఇచ్చిందంటివి. ఆ అక్కెరకు రాని బీడు భూములన్నీ మన మెడకు వెడితే పంటలు పండక మనం జత్తాన మంటివి. మరి ఇప్పడిగేందే బంగారమసోంటి దొరల భూములను సర్కారే గొని సగం దరకే మనకియ్యవట్టే. ఇంతకంటె ఎక్కువ సర్కారేంజేత్తది జెప్పే"? తన మనుసులున్నదంతెల్లగక్కిండు మాతంగి లచ్చులు.

ఎంకటయ్య ముసిముసినవ్వు నవ్వుకుంట 'మీదికి జూసెటందుకు సర్కారు పనులన్ని మంచిగ సాఫగనే గనిపిత్తయ్. కాని సూడు లచ్చులు బావా! దొరల భూములు జనం గుంజుకోవట్టిరి. కాకపోతే దొరలనే నాగలివట్టి దున్నుకోండ్రి, మన మెవ్వలం దున్నద్దని కట్టుబెట్టవడితిమి. అనికేమో కట్టంజెయ్య సేతగాదాయె. ఇన్నేండ్లు బంగారం పండిన భూములు జనం పాలుగావట్టె. కుడిదివడ్డెలుక తీరుగ తండ్లాడిన ఈ పట్టెదొర్లంత, ఆల్లెమ్మెల్లేలకు జెప్పుకొని ఇసోంటి కానూన్ జేసు కున్నరు. రూపాయి మాల్‌ను నాల్గురూపాయలకు సర్కారుగొని సగం ధరకు రెండు రూపాయలకంటె డబల్ ధరకు మనకమ్మినటే, మనూల్లె పదివేలకెకురం పొలం దొరుకుతది గదా? ఆడు 40 వేలకొక్కని మనలను ఇరవైఏలు కట్టుండ్లనవట్టె. ఇదీ పట్టెదారుకు లాబంగున్నదా మనకా? జర ఇసారం జయ్యిండ్లి".

"ఈ ఎంకటన్న జెప్పేటియన్నీ గిట్లనే ఉంటయి. ఓ పర్వతాలన్న ఇగో ఇటు జూడె. మొన్న మల్‌రెడ్డి పటేల్ తోటి నేను గీముచ్చటే అన్న. ఎకర 10వేల భూమికి మేమిరువై వేలెట్ల గట్టుడంటె "అరె మీరే అప్పు గట్టిండ్రు గనుక ఈ అప్పు గట్టవడుతదిరా" అన్నడు. "సర్కారు గట్లనే అంటది కట్టాన్నని. మీరు గట్టుకుంటే మిమ్ములనేం జేత్తది. అడిగి అడిగి అదే మాపి జేత్తది" అనన్నడు. సర్కారెంత ధరంటె మనకేంది? మనం గత్తాన్నమా ఏమన్ననా?" అన్నడు మాతంగి లచ్చులు.

"ఇంతకు ముందంటె మనదగ్గర జప్తుజేసెటందుకేం లేకుండె. ఇప్పుడట్ల గాదు. ఈ భూమి, పంటపండే భూమి మనదగ్గరున్నది. పంట పంటకు మనం కిస్తు గట్టకుంటె కట్టపడి పండించిన పంటంత ఆడే ఎత్తుకుపోతడు. కాదంటె భూమి దున్ననియ్యనంటడు. భూమ్మీద ఈసునం కొద్ది మనం కట్టుటే అయితది. ఇంతకు ముందంటే ఆ దొరోన్ని బతిమిలాడో బామాలో ఆ పెంక పంటమీది తమంటె

932

ఊకునెటోడు. కాని ఇప్పుడిగ సర్కారే మనకో పెద్దదొరోడు. 26 వేలప్పు పదేండ్ల మీద 40 వేలైతది అడ్డీతోటి. అయిదేరిపెటందుకు మనమే గాదు మన పోరగాండ్లు గూడ ఎనుకటి తీరుగ దొరల సర్కారుకు ఎట్టిజెయ్యక తప్పది" అన్నడు పర్వతాలు.

"ఓ అన్నో నీ బాంచెను! గింత కుటిలబాజి ఉపాయమూనె? ఇప్పటిదాక మనమే జచ్చినమంటె ఇగ రేపటినుంచి మన పోరగాండ్లను కూడ జంపుకునుడేనా? అద్దద్దు ఈ ఉరిలె మనం పడద్దు. గందుకేనా మల్‌రెడ్డి పటేలు మా యింటికచ్చి మంచి గుంటదె బిడ్డ మీరు సరెనని సంతకం బెట్టుండ్రి బంగార మసొంటి పొలం మీకే అయితన్నది? ఈని పీనుగెల్ల. గందికే మంచిగ బుదురకిచ్చుకుంటచ్చిండు. అరిజను లంటె ఉత్త అమాయకపు ముండకొడుకులు. పసులసొంటోల్లు సొప్పకట్టేత్తె దింటరు. మట్టుగట్టేత్తె ఉంటరు. అనుకుంటాండ్లు. ఆ కాలం బోయింది. ఈని పొలాలద్దు గిలాలద్దు మనకు" అని మాతంగి లచ్చులు భార్య సమ్మక్కన్నది.

జనం మాటలు గుసగుసల స్థాయినుండి చర్చించుకోవడం వరకూ ఆ తర్వాత పట్టెదార్ల మోసాల్ని తిప్పికొట్టాలె అనే మాటలు వినిపించసాగినయ్.

అప్పుడు పర్వతాలు అందరు ఇనేటట్లుగ గాంధిబొమ్మ గద్దెమీద నిలబడి "సూడుండ్లి అక్కలాల, అన్నలార. పట్టెదార్లంత తమ పట్టాలు ఇడిసిపెట్టెటం దుకు తయారైండ్లు. మునుపంటె మనం దున్నుకుంటమంటె అల్లు అడ్డమచ్చేటోల్లు. ఇప్పుడైతే ఇగ అల్లు అడ్డమచ్చే ముచ్చటలేదు. మనండ్ల మనం ఎవ్వలం గూడ ముందటి కచ్చి ఈ భూమి మాకియ్యండ్లని సంతకం బెట్టద్దు. మనందరం కల్సి దున్నుకుందామ్. ఎవ్వలడ్డ మచ్చినా ఊకునేది లేదు. పజల సొమ్ముతోటి పట్టెదార్ల భూములుగొనే అవసరం లేదని అందరికి తెలిసేటట్టుగ ఊరు వాడ జెప్పుకుంట సంతకాల్జేసి పట్టెదార్ల భూములు సంతానికెవ్వలు దీసుకోవద్దని మనోల్ల కందరికి జెప్పుదాం" అన్నడు.

ఇంతల బాల్తాత లేని ఓపిక దెచ్చుకొని "సూడుండ్రోయ్ పిల్లగాండ్లు పడుసో పెడుసో అని ఏందేందో జెప్తాండ్రు. ఎట్లైతేందిగని దొరల భూములు మనకిచ్చుడే గొప్ప. మనండ్ల కెవ్వలకిచ్చినా ఒక్కటే గదా? ఎవలకో ఒగలకు లాభమైతాంది.

933

దీంట్లె మల్ల అందరం దున్నుకుందామంటె ఎట్ల? సర్కారు దగ్గర దీసుకునేటోల్లకు నష్టంగదా?" అన్నడు.

"సూడు బాల్తాత సర్కారోని సంగతే గిట్లుంటది. మనంట్ల మనకు లడాయి పెట్టి తన్నుకుంటాంటె తమాష జూత్తది. దొరోని దగ్గర్నుంచి మనం భూములు గుంజుకుంటున్నామన్న సంగతి దెల్వంగనే ఇగ లాభంలేదని మనంట్ల నుంచి ఒక్కలిద్దరిని తన మందల గలుపుకుందామని సూత్తాండ్లు. అందరికి చెందాల్సిన భూమిని అధికారులకు లంచం బెట్టి పజల సొమ్ము ఆడుదిని మనల్ని మోసం జేత్తాంటె మన మెట్ల ఊకుంటం. అందరమైతే రేపు నాగండ్లు గట్టుకొనత్తం. అప్పుడు దొరోనంతుకు మీరద్దన్నా ఎవ్వలాగరు. అప్పుడిగ మనంట్ల మనం కొట్లాడుకుంటె దొరోనంతుకు మనోల్లమీదీగ మనమే కేసులు పెట్టుకొనుడైతది. ఆ కేసుల్తోటి మీరు మేము తిరుగలేక సావాలె. ఊల్లె పేదోల్లైతే ఊకునేటట్లు లేరు" అన్నడు ఎంకటయ్య.

సాలసేపట్నుంచి అరుగుమీద కూసోని ఇదంత ఇనుకుంటున్నడు మారుపాక రామన్న. అస్టల్లుండుకుంట పెద్దసదువులకని పట్నంల ఉండెటామెన తాతీల్లని మొన్ననే ఇంటికచ్చిండు.

సరాయించుకొని రామన్న ఉన్నకాడనే లేచి నిలబడ్డడు. ఆయనేదో చెప్పెటట్టున్నడని అందరు ఆయన దిక్కే జూడవట్టిండ్రు.

"ఇగో వెంకటన్నా, బాల్తాతా! అప్పట్నుంచి నేనంతా వివరంగా వింటూనే ఉన్న. సర్కారు ఎప్పుడైనా తన వర్గానికి సేవ చేసేటందుకే ఉంది. ఈ భూముల వ్యవహారం ఇప్పుడు వచ్చింది కాని ఇంతకు ముందే దివాలా దీసిన పెట్టుబడిదార్లకు ప్రజల సొమ్ము కోట్లాది రూపాయలు కట్టబెట్టింది. ఖాయిలాపడ్డ పరిశ్రమలను ఆదుకొని వీధిన పడనున్న కార్మికులకు ఉపాధి పోకుండా జూస్తున్నానని చెప్పి నష్టపోయిన పెట్టుబడిదార్లకు ఏటా ఇదేవిధంగా ప్రజల డబ్బు ఇస్తూనే ఉన్నది. అంతెందుకు మొన్నటికి మొన్న ఇందిరమ్మ కొడుకు పెట్టిన మారుతీ కంపెనీకి వందకోట్ల రూపాయలు ఉత్తపున్యానికి ఇచ్చి రాయితీ అంటే ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టలేదా? ఇగో అన్నా! ఈ పత్రికల రాసి ఉంది. వి. పి. సింగు సర్కారుల ఒక్కొక్క కేంద్రమంత్రికి సాలీన 38 లక్షల రూపాయలు ఖర్చయిందట. అంటే వాడు నెలకు

934

మూడు లక్షల రూపాయల ప్రజల సొమ్ము తింటున్నాడు. నోరున్న పెద్దోల్లు కిస్తా నువ్వు లక్షలు దింటున్నావు. మా కంపెనీలకు లాభాలు వస్తలేవు. మా సంగతేందని ప్రశ్నించినపుడు వాళ్ళ అయిష్టత్ పకారంగా వాళ్ళకు తినపెడుతున్నడు. వాలకుంటే పన్ను లేస్తున్నడు. ఇప్పుడు గ్రామాలల్ల దొరల భూములు పాడువడుతున్నయ్. వాళ్ళకు భూములపై రావాల్సిన లాభాలు రావడంలేదు. అందుకని వాళ్ళ నష్టపరిహారం ఇప్పించండని వాళ్ళ ప్రతినిధులను అడిగిండ్రు. అందుకని ఎస్. సి. కార్పోరేషన్ పేరుతోని దొరల భూములు •గొనిపిస్తున్నారు. బాండు కాగితాలమీద సంతకాలు పెట్టించుకొని మనకిస్తున్నరు, రేపు పంట పండినంక మనం కట్టకుంటె జప్తుచేసైనా తీసుకుపోతరు. లేకుంటే పన్నులమీద పన్నులేసి మన పేదోల్లకు బతుకే భారం చేస్తరు. అందుకని మీరంతా వెంకటన్న మాట ప్రకారము అందరు కల్సి భూమిః దున్నుకునుడే సరియైన పద్ధతి" అన్నాడు.

రామన్న మాటమీద అందరికీ గురి. అందుకని పోలోమని అందరు నాగండ్లు కట్టి జండాలు పాతిన భూములల్ల కోండ్రలేసి సయ్ సయ్‌మని దున్న వట్టిండ్రు.

ఆలిశమై పాయెనని గొల్లోల్ల కొమురన్న, తమ్ముడు రామలింగు నాగలి దించి మేడిగట్ట వట్టిండు.

ఎంకటయ్య నవ్వుకుంట "ఏమోయ్ బామ్మర్ది బాగ ఆలిశం జేస్తివి? నీ ఆకలి పాడుగాను పగటేల్లదాకా దిన్నా తీరలేదానోయ్"?

"అదిగాదు బావ నేను కోడారేసుకొని అత్తాంటె పుట్టగడ్డమీన ఊరువిసుకలన్నీ పిసపిస మనుకుంట గాయి జేత్తాంటే గొర్రెంకలు కేర్ కేర్ మనుకుంట ఏదో పామును తంతాన్నట్టనిపిస్తే అటువోయిన, చూసెటాళ్ళకేమున్నది మా సూర్ల గూడు పెట్టుకున్న ఊరి పిసుకల గుడ్లు దిన్నపామే. మొన్న రాత్రి మా కోడి పొరగాండ్లను గూడా అదే ఊదేసింది. అయితె మానెగని ఊరు విసికలు అసలుపని చేసినయని ముల్లుకట్టె పుర్రేసి నాలుగేసిన. దెబ్బకు జచ్చింది పాము" అన్నడు రామలింగు.

"మచిపనే జేసినవుగని. ఇగ జర జపజప వోనియ్. పొద్దుగూకెటల్లకు దున్నుడు గావన్న"ని తన నాగలిని ముందుకు కదిలిచ్చిండు ఎంకటయ్య.

935